Joyalukkas
World's favourite jeweller
Shop online @ joyalukkas.com

# ఈనాడు

Joyalukkas
World's favourite jeweller
Shop online @ joyalukkas.com

కరీంనగర్ 9-8-2019 శుక్రవారం సిటీ సంపుటి 45 సంచిక 361
THE LARGEST CIRCULATED TELUGU DAILY
రూ. 6-50. పేజీలు 18+16 www.eenadu.net
Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi




Premier®
Cookware & Appliances
శ్రావణ మాస మెగా
ఎక్స్ఛేంజ్ ఆఫర్
50% వరకు
తగ్గింపు
ప్రీమియర్
స్టెయిన్‌లెస్ స్టీల్
& ట్రెండీ బ్లాక్ ప్రెషర్
కుక్కర్ ఎక్స్ఛేంజ్‌కు
50%
తగ్గింపు
ప్రీమియర్ నాన్-స్టిక్
కుక్‌వేర్ ఎక్స్ఛేంజ్‌కు
50%
తగ్గింపు
ప్రీమియర్
కిచెన్- హుడ్
(చిమ్నికి)
ఎక్స్ఛేంజ్‌కు
40%
తగ్గింపు
ప్రీమియర్ ఎలక్ట్రిక్
రైస్ కుక్కర్ (1 లీటర్ కుక్కర్ మినహా)
ఎక్స్ఛేంజ్‌కు
50%
తగ్గింపు
ప్రీమియర్
వెట్ గ్రైండర్
ఎక్స్ఛేంజ్‌కు
రూ. 2400
వరకు తగ్గింపు
ప్రీమియర్ మిక్సర్
గ్రైండర్
ఎక్స్ఛేంజ్‌కు
రూ. 2200
వరకు తగ్గింపు
ప్రీమియర్
గ్లాస్-టాప్
ఎల్‌పీజీ స్టౌ
ఎక్స్ఛేంజ్‌కు
రూ. 2000
వరకు తగ్గింపు
* షరతులు వర్తిస్తాయి
అన్ని ప్రముఖ షాపులలో లభిస్తాయి.
** ఎక్స్ఛేంజ్‌కి పాత అల్యూమినియం కుక్కర్ మాత్రమే తీసుకోబడుతుంది.
* ఇది పరిమిత కాల ఆఫర్ మాత్రమే / * స్టాక్ ఉన్నంత వరకు మాత్రమే.
FOR MORE DETAILS PLEASE CONTACT: ANDHRA PRADESH: PRAKASAM / NELLORE: 9384699601, ANANTAPUR / KURNOOL: 9384825551, EAST & WEST GODAVARI: 9701088466, KRISHNA / GUNTUR: 9384699600, 7358533111, VISAKHAPATNAM / SRIKAKULAM / VIZIANAGARAM: 9490446486, KADAPA / CHITTOOR: 9384699605. TELANGANA: HYDERABAD / SECUNDERABAD: 9384699610, REST OF TWIN CITIES: 9384699610, BULK PURCHASE / CORPORATE GIFT ENQUIRIES SOLICITED PLEASE CONTACT: 73585 33111 / 9384699600

# ఈనాడు

## నైపుణ్య శిక్షణ గాడిన పడేనా?

కొత్త సహస్రాబ్దిలో రోజుకో తీరుగా సరికొత్త హంగులద్దుకొంటున్న సాంకేతికత మనిషి జీవితంలో ప్రతి పార్శ్వాన్నీ ప్రభావితం చేస్తున్న వేళ, వృత్తి నైపుణ్యాలకు నిరంతరం సానపట్టుకొంటేనే ఈ పోటీ ప్రపంచంలో నెగ్గుకు రాగలిగేది. దేశ జనాభాలో 54 శాతానికి పైగా పాతికేళ్లలోపు యువజనంతో పరవళ్లెత్తుతున్న భారతావని వచ్చే రెండున్నర దశాబ్దాలపాటు యువ కెరటాలతో ఎగసిపడనుంది. ప్రస్తుత, భావి అవసరాలకు దీటైన నిపుణ మానవ వనరులుగా ఈ తరాన్ని తీర్చిదిద్దడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గడ్డు సవాలుగా మారింది. బట్టీయం చదువుల పట్టాలు నాలుక గీసుకోవడానికీ పనికిరాక కోట్లాది యువజనం ఉపాధి వేటలో నీరసించిపోతుంటే, వృత్తి నైపుణ్యాలను వారికి ఒంటబట్టించాల్సిన ఆవశ్యకతను కేంద్రం తొలిసారిగా గుర్తించి పదేళ్లయింది. 2009నాటి జాతీయ నైపుణ్యాభివృద్ధి విధానం స్థానే 2015లో మోదీ ప్రభుత్వం కొత్తగా పట్టాలకెక్కించిన పాలసీ- 2022నాటికి ఎకాయెకి 40కోట్ల మందిని నిపుణ శక్తులుగా తీర్చిదిద్దాలని సంకల్పించింది. విస్తృత ప్రాతిపదికన దేశ ప్రజలందరికీ సుస్థిర జీవనోపాధికి భరోసా ఇచ్చేలా అత్యున్నత ప్రమాణాలతో కూడిన నైపుణ్యాలను వేగవంతంగా అందించి, కొత్త ఆవిష్కరణల నయా పారిశ్రామిక సంస్కృతికి పాదు చెయ్యాలన్న ఘనతర సంకల్పం వెలుగు చూసి నాలుగేళ్లు దాటింది. 'కౌశల్ వికాస్ యోజన' తొలి దశలో 19.85 లక్షలమందికి శిక్షణ ఇస్తే 2.62 లక్షల (13.23శాతం) మందే ఉపాధి పొందగలిగారన్న కేంద్ర ప్రభుత్వం- 2016 అక్టోబరునుంచి జూన్ 2019 మధ్య నైపుణ్య శిక్షణ పొందిన 52.12 లక్షల మందిలో 12.6 లక్షలమందికి జీవనోపాధి లభించిందని ఇటీవలే వెల్లడించింది. 'నైపుణ్య భారత్' లక్ష్యాలు ఇంత దారుణంగా గురితప్పుతున్న నేపథ్యంలో- భిన్న మంత్రిత్వశాఖల్లో అమలవుతున్న నైపుణ్య కార్యక్రమాలన్నింటినీ ఒకే గూటికి చేర్చి, రాష్ట్రాలకూ గురుతర బాధ్యత కట్టబెట్టి 2021-'25 నడుమ అమలయ్యే మలివిడతలో ఉట్టి కొట్టాలని కేంద్రం తలపోస్తోంది. గట్టి సంకల్పాన్ని వెన్నంటి పటిష్ఠ వ్యూహ రచన, దాని అమలులో పారదర్శకత జవాబుదారీతనాలకు చోటు పెడితేనే సత్ఫలితాలు సాకారమవుతాయి.

సేద్య రంగమే పెను సమస్యల పద్మవ్యూహమైన ఇండియాలో విస్తృత శ్రామిక శక్తికి వ్యవసాయం అన్నం పెట్టే పరిస్థితి లేదు. ఉపాధి అవకాశాలు పారిశ్రామిక సేవా రంగాల్లో మెండుగా ఉన్నా వాటిలో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు యువజనానికి లేవు. దక్షిణ కొరియాలో 96శాతం, జపాన్‌లో 80 శాతం, జర్మనీలో 75 శాతం, యూకేలో 68శాతం కార్మికులు వృత్తి నైపుణ్యాల అలంబనతో రాణిస్తుంటే, ఇండియాలో ఆ సంఖ్య పట్టుమని అయిదు శాతమైనా లేకపోవడమే బాధాకరం. సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల రంగం తైవాన్ స్థూల దేశీయోత్పత్తిలో 85శాతం వాటా కలిగి ఉంటే, చైనాలో అది 60శాతం, సింగపూర్‌లో 50శాతంగా నమోదవుతోంది. భారత్ జీడీపీలో ఎంఎస్ఎంఈల వాటా 30శాతానికి లోపే ఉండటం- ఎవరి కాళ్లమీద వాళ్లు బతికే నైపుణ్యాలు లేని శ్రామిక శక్తి బలహీనతకే అద్దంపడుతోంది. 'దేశీయ పరిశ్రమల మానవ వనరుల గిరాకీని తీర్చడానికే కాదు... అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ కార్యక్రమాలను రూపుదిద్దడం ద్వారా అమెరికా, రష్యా, చైనా, జపాన్, పశ్చిమాసియాతో పాటు స్పెయిన్‌కూ నిపుణ శ్రామిక శక్తిని అందించే ప్రణాళికను 2014 సెప్టెంబరులో కేంద్ర సర్కారు ప్రస్తావించింది. దురదృష్టం ఏమిటంటే 70శాతం యువ జనానికి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలున్నాయన్న సంగతే తెలియదని నిరుడు ఓ అధ్యయనం స్పష్టీకరించింది. నైపుణ్య శిక్షణ పొందిన వారిలోనూ 75 శాతానికి పైగా నిరుద్యోగం కోరల్లోనే విలవిల్లాడుతున్న దుస్థితి- శిక్షణ ప్రమాణాల డొల్లతనాన్నే ఎండగడుతోంది. ప్రైవేటు నైపుణ్య శిక్షణ కేంద్రాలు అధ్వాన స్థితిలో ఉన్నాయని పక్షం రోజులనాడు స్పష్టీకరించిన సంబంధిత శాఖ కార్యదర్శి- జాతీయ వృత్తి శిక్షణ మండలికి అనుబంధంగా గల 14 వేల పారిశ్రామిక శిక్షణ సంస్థల్లో 84 శాతం ప్రైవేటువేనని కుండబద్దలు కొట్టారు. సమున్నత లక్ష్యం చిల్లుకుండతో నీళ్లు మోసిన చందం అవుతోందనడానికి అదే రుజువు!

నాలుగున్నర దశాబ్దాల్లోనే అత్యధిక నిరుద్యోగిత దేశీయంగా గుడ్లురుముతోంది. యూపీఏ ప్రభుత్వం 2004-'14 మధ్య విద్యారంగంలో సంస్కరణలు చేపట్టకపోవడంతో నైపుణ్యాలు లేని యువజనం ఉద్యోగ మార్కెట్లను ముంచెత్తడమే పెను సంక్షోభంగా మారింది. పట్టాలకంటే నైపుణ్యాలు ముఖ్యమని, ఉద్యోగాలున్నా వాటికి తగ్గ నిపుణులే కొరవడ్డారన్న దిగ్గజ సంస్థ ఐబీఎమ్ అధిపతి గిన్నీ రొమెట్టీ- ఈ విషయంలో పరిశ్రమలు, ప్రభుత్వం కలసి పని చెయ్యాలని సూచిస్తున్నారు. నాలుగో పారిశ్రామిక విప్లవం ఉపాధి రంగంలో కొన్ని కోట్ల ఉద్యోగాలను ఊడ్చేసినా, మరెన్నో కోట్ల ఉపాధి అవకాశాలకు తలుపులు తెరవనుంది. కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చిన కొత్తల్లోనే నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖనే పెట్టి, భారత్‌లో తయారీకి దానితో అంటుకట్టి ఆవిష్కరించిన ప్రణాళిక గురికి బారెడు దూరంగా తెల్లమొగమేయడానికి- కర్ణుని చావుకు ఉన్నన్ని కారణాలున్నాయి. తొలి విధానం దరిమిలా పదేళ్ల అనుభవాలనుంచి పాఠాలు నేర్చి సరైన దిద్దుబాట్లతో చకచకా సిద్ధమైతేనే 2020-'25 కార్యాచరణ సత్ఫలితాలు అందించగలుగుతుంది. కొత్తతరం ఉద్యోగాలపై దృష్టిసారిస్తామంటున్న కేంద్రం- ఆయా శిక్షణ సంస్థల్ని నేరుగా సంబంధిత పరిశ్రమలతో అనుసంధానించడం ప్రయోజనకరమవుతుంది. ఉపాధి విపణి అవసరాలు, అవకాశాల్ని నిరంతరం మదింపు వేస్తూ ఉద్యోగార్హ నైపుణ్యాల్ని, నయా ఆవిష్కరణల కౌశలాన్ని యువజనంలో నింపేలా యుద్ధ ప్రాతిపదికన కదిలితేనే- దేశం ధీమాగా పురోగమించగలిగేది!

---



పీవీ రావు

దేశంలో రానురానూ రహదారి భద్రత పెనుసమస్యగా మారడంతో సరైన పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ఏళ్ల తరబడి ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా ప్రయాణికులు, సరకుల రవాణా వేగంగా, సురక్షితంగా, చవకగా జరిగేట్లు చూడటానికి 2014లో రోడ్డు రవాణా, భద్రత బిల్లును ప్రవేశపెట్టింది. రోజురోజుకూ పెరిగిపోతున్న ప్రమాదాలు, మరణాలను నియంత్రించేందుకు కొత్త చట్టాలు తెస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2015లో ప్రకటించారు. గడచిన నాలుగైదేళ్లలో తగిన మార్పులు




# భద్రమైన ప్రయాణానికి బాటలు

చేర్పులతో ఖరారైన మోటారు వాహనాల సవరణ బిల్లు (2019)కు గత నెల 31న పార్లమెంటు ఆమోద ముద్ర వేసింది. ఇది రాష్ట్రపతి ఆమోదం పొంది చట్టంగా మారిన తరవాత- పాదచారులకు, వాహన చోదకులకు రహదారులు సురక్షితమైనవిగా మారే అవకాశాలు ఉన్నాయి. ఈ బిల్లు చట్టమయ్యాక కొత్త వాహనాలను డీలర్ల స్థాయిలోనే రిజిస్టర్ చేస్తారు. దీనివల్ల కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన ఇబ్బంది తప్పుతుంది.

నిబంధనలను అతిక్రమించే వాహన చోదకులపై కొత్త బిల్లు భారీ జరిమానాలు ప్రతిపాదిస్తోంది. అంబులెన్సుల వంటి అత్యవసర వాహనాలకు దారి ఇవ్వకపోతే రూ.10,000 జరిమానా విధించడానికి బిల్లు అవకాశం కల్పిస్తోంది. వాహనం నడపడానికి అనర్హులని ప్రకటించినా లెక్క చేయకుండా నడిపేవారి పైన రూ.10,000 జరిమానా విధిస్తారు. ఓలా, ఉబర్ వంటి సంస్థలు డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే లక్ష రూపాయల వరకు జరిమానా విధిస్తారు. అతి వేగంతో నడిపేవారు వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వరకు అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. 18 రాష్ట్రాల రవాణా మంత్రుల సిఫార్సులను పార్లమెంటు స్థాయీసంఘం విస్తృతంగా పరిశీలించిన అనంతరం ఈ బిల్లు రూపకల్పన జరిగింది.

### ఆస్తి నష్టమూ అధికమే

బీమా లేకుండా వాహనం నడిపితే రూ.2,000 జరిమానా కట్టాల్సి ఉంటుంది. హెల్మెట్లు లేకుండా నడిపితే రూ.1,000 అపరాధ రుసుము విధించడమే కాకుండా మూడు నెలలపాటు డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేస్తారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారికి గతంలో రూ.100 జరిమాన విధించేవారు. దీనిని రూ.500లకు పెంచారు. నిబంధనలను ధిక్కరించిన వారు గతంలో రూ.500 అపరాధ రుసుం చెల్లించేవారు. ఇకపై కనీసం రూ.2,000 కట్టాల్సి ఉంటుంది. ప్రమాదకరంగా వాహనాన్ని నడిపితే ఇంతకు ముందు విధించే జరిమానాను రూ.1,000 నుంచి రూ.5,000కు పెంచారు. మద్యం తాగి వాహనం నడిపితే రూ.10,000 జరిమానా విధించాలని కొత్త బిల్లు నిర్దేశిస్తోంది.

ప్రపంచవ్యాప్తంగా ఏటా రహదారి ప్రమాదాల్లో 13.5 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు అంచనా. భారత్‌లో ఒక్క 2018లోనే దాదాపు 1,49,000 మంది చనిపోయారు. ప్రపంచంలోని మోటారు వాహనాల్లో రెండు శాతం మాత్రమే భారత్‌లో తిరుగుతున్నా, మొత్తం రహదారి ప్రమాద మరణాల్లో 11 శాతం ఇక్కడే జరగడం ఆందోళన కలిగిస్తోంది. ప్రమాదాల్లో గాయపడి అంగవికలురయ్యే వారు పెద్ద సంఖ్యలో ఉంటున్నారు. భారీ ఆస్తి నష్టం సరేసరి. 2015లో దేశంలో మోటారు వాహనాలు, రైళ్లు ఢీకొన్న ఘటనలు 4,96,762 వరకు సంభవించాయని జాతీయ నేరగణాంకాల సంస్థ (ఎన్.సి.ఆర్.బి) 2016 నివేదిక తెలిపింది. వీటిలో రహదారుల మీద వాహనాలు ఢీకొన్న ఘటనలే 4,64,674 వరకు ఉన్నాయనీ, వీటి వల్ల 1,48,707 మరణాలు సంభవించాయని అది వివరించింది. ఈ ప్రమాదాలకు మితిమీరిన వేగం, మద్యం సేవించి నడపడం, శిరస్త్రాణాలు, సురక్షిత బెల్టులు ధరించకపోవడమే ప్రధాన కారణాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ప్రధాన రహదారులపై నిర్దేశిత వరుసలో నడపకపోవడం, మలుపు తిరిగేటప్పుడు ఇతర వాహనాలకు దారి ఇవ్వకపోవడం వల్ల నాలుగు లైన్ల జాతీయ రహదారులపై ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నది.

స్వీడన్, ఆస్ట్రేలియా, బ్రిటన్‌లలో ప్రభుత్వాలు సమర్థమైన చట్టాలు తీసుకురావడం వల్ల ఆయా దేశాల్లో రహదారి భద్రత మెరుగుపడింది. మోటారు వాహనాల చట్టాన్ని సవరించేందుకు భారత్ రెండు దశాబ్దాలుగా మల్లగుల్లాలు పడుతోంది. 2014 జూన్‌లో అప్పటి కేంద్ర మంత్రి గోపీనాథ్ ముండే రహదారి ప్రమాదంలో మరణించినప్పటి నుంచి ఈ ప్రయత్నాలు ఊపందుకున్నాయి. దీనికితోడు 2020కల్లా రహదారి ప్రమాద మరణాలను సగానికి సగం తగ్గించాలంటున్న బ్రెసీలియా ఒప్పందంపై భారత్ సంతకం చేయడంతో కొత్త బిల్లు రూపకల్పన జోరందుకుంది. దేశంలో మోటారు వాహనాలు క్రమంగా పెరుగుతున్న సమయంలో 1988లో మోటారు వాహనాల చట్టం తీసుకువచ్చారు. ప్రయాణికులు, సరకుల రవాణాను పెంచే ఉద్దేశంతో రూపొందిన ఆ చట్టం రహదారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వలేదు.

వాహన చోదకులు, వాహనాలు, మౌలిక వసతులను దృష్టిలో పెట్టుకొని మోటారు వాహనాల సవరణ బిల్లును రూపొందించారు. మొదటగా రహదారి భద్రత, రవాణా నిర్వహణలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో ఒక బోర్డును నియమించాలని బిల్లు నిర్దేశిస్తున్నది. రోడ్డు రవాణా రంగానికి ప్రాధాన్యాలు నిర్ణయించడానికి, పర్మిట్లు ఇవ్వడానికి, ప్రణాళికా రచనకు జాతీయ రవాణా విధానాన్ని రూపొందించే అధికారాన్ని బిల్లు కేంద్ర ప్రభుత్వానికి కల్పిస్తోంది. పటిష్ఠమైన రహదారుల నిర్మాణం, నిర్వహణలతోనే రహదారి భద్రత మెరుగుపడుతుందని బిల్లు భావిస్తోంది. తదనుగుణంగా గుత్తేదారులు, సలహాదారులు భద్రమైన రహదారులను నిర్మించి, నిర్వహించకపోతే 1,500 డాలర్ల వరకు జరిమానా విధించనున్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజా రవాణా సేవలను మెరుగుపరచడానికి కొత్త తరహా పర్మిట్లు మంజూరు చేస్తారు. సొంత వాహనంలో వెళ్లేవారికి ప్రమాద అవకాశం ప్రతి కిలోమీటరుకూ పెరిగితే, బస్సులు, రైళ్లవంటి ప్రజా రవాణా వాహనాల్లో పయనించేవారికి ముప్పు తగ్గడంతోపాటు ప్రయాణాల సంఖ్యా తగ్గుతుందని పరిశోధనల్లో వెల్లడైంది. డిజైన్ లోపాల వల్లనో, కాలుష్య ఉద్గారాల వల్లనో ప్రయాణికుల భద్రతకు, ఆరోగ్యానికి భంగం కలిగించే మోటారు వాహనాలను వెనక్కు రప్పించేందుకు ఉత్పత్తిదారులను ఆదేశించే అధికారాన్ని కొత్త బిల్లు ఇస్తోంది. నిర్దేశిత ప్రమాణాల ప్రకారం వాహనాలు తయారు చేయని సంస్థలపై కోటిన్నర డాలర్ల (దాదాపు 100 కోట్ల రూపాయల) వరకు జరిమానా విధించే వీలు కల్పించింది. ఉబర్, ఓలా వంటి సంస్థలను బిల్లు సాధికారంగా గుర్తించినందున, వాటి నియంత్రణకు వెసులుబాటు ఏర్పడింది. వాహన చోదకుల పని గంటలు, ప్రయాణికుల సమాచార (డేటా) పంపకం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, అతి వేగ నిరోధం వంటి అంశాల్లో తగిన నిబంధనలు రూపొందించడానికి మార్గం సుగమమైంది.

### ఆన్‌లైన్‌లో లైసెన్సులు

డ్రైవింగ్ లైసెన్సుల మంజూరు తదితర సేవలను ఆన్‌లైన్‌లో నిర్వహించాలని బిల్లు ప్రతిపాదిస్తోంది. ఆన్‌లైన్‌లోనే వ్యక్తుల గుర్తింపు నిర్ధారణ జరిపి లెర్నింగ్ లైసెన్సులు జారీచేస్తారు. డ్రైవింగ్ పరీక్షలను కంప్యూటరీకరించి బోగస్ లైసెన్సులకు అడ్డుకట్ట వేస్తారు. ఈ-పాలన ద్వారా పారదర్శకతకు బిల్లు ప్రాధాన్యం ఇచ్చింది. వాణిజ్య వాహనాల లైసెన్సులను ఇప్పుడున్న మూడేళ్ల నుంచి అయిదేళ్లకు పెంచాలని ప్రతిపాదించింది. లైసెన్సు ముగిసిపోవడానికి ఏడాది ముందు కానీ, తరవాత కానీ దాన్ని పునరుద్ధరించుకునే వీలు కల్పిస్తోంది. సమర్థులైన వాహన చోదకులను తయారు చేసుకోవడానికి మరిన్ని శిక్షణ సంస్థలను నెలకొల్పుతారు. రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణ నష్టమే కాదు, భారీ ఆర్థిక నష్టమూ సంభవిస్తోంది. ఈ నష్టం భారత స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో మూడు శాతం మేరకు ఉంది. 1999-2000 సంవత్సరాలలో రోడ్డు ప్రమాదాల వల్ల జరిగిన ఆర్థిక నష్టం రూ.55,000 కోట్లని ప్రణాళికా సంఘం లెక్కగట్టింది. 2012లో అంతర్జాతీయ రహదారి సమాఖ్య కూడా భారతదేశం ఏటా 2,000 కోట్ల డాలర్ల ధన నష్టాన్ని చవిచూస్తోందని తెలిపింది. ఈ నష్టాలను శాశ్వత ప్రాతిపదికన నివారించడమే లక్ష్యంగా మోటారు వాహనాల సవరణ బిల్లును రూపొందించారు.

(రచయిత- ఆర్థిక, సామాజిక విశ్లేషకులు)

### జరిమానాల వడ్డన



మోటారు వాహనాల సవరణ బిల్లు (2019) భారీ జరిమానాలు వడ్డించడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. మద్యం తాగి వాహనం నడపడం, అతి వేగం వంటి నేరాలకు ఇంతవరకు దేశంలో విధిస్తున్న జరిమానాలు ఇతర దేశాల్లోకన్నా తక్కువగా ఉన్నాయి. ప్రమాదాలు నివారించి, భద్రత పెంచాలంటే జరిమానాల మొత్తాన్ని పెంచాలని శాసనకర్తలు భావించారు. వాహనాల చోదకులు, సైకిళ్ల వినియోగదారులు, పాదచారులకు తప్పనిసరిగా బీమా కల్పించడానికి మోటారు వాహనాల ప్రమాద బీమా నిధిని ఏర్పాటు చేయాలని బిల్లు నిర్దేశిస్తోంది. ప్రమాదాల్లో గాయపడిన వారి చికిత్సకు, చనిపోయిన వారి కుటుంబీకులకు ఈ నిధి నుంచి పరిహారం చెల్లిస్తారు. ప్రమాద బాధితులకు అత్యవసర వైద్య చికిత్సను, ఇతరత్రా సహాయాన్నీ అందించిన వారికి సివిల్, క్రిమినల్ కేసుల బారి నుంచి బిల్లు రక్షణ కల్పిస్తోంది. బాలలు వాహనాలు నడిపి ప్రమాదానికి కారకులైతే వారి సంరక్షకులు లేదా సదరు వాహనాల యజమానులు కేసులను ఎదుర్కోవలసి ఉంటుంది.

---

# పలు జాతులకు పెనుముప్పు

మానవ వికాసంలో భాష ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వ్యక్తిత్వాలకు రూపు నివ్వడంలోనూ కీలక స్థానంలో నిలుస్తుంది. భాషల్లో అనేక సంస్కృతులు, వైవిధ్యాలు దాగి ఉంటాయి. ఒక భాష అంతరించిందంటే దానితోపాటు ఆ భాష మాట్లాడే జాతి సంస్కృతీ సంప్రదాయాలూ రూపుమాసినట్లే! సామాజిక ఆధిపత్యం వల్ల కొన్ని భాషలు విశేషాదరణ పొందగా, మరికొన్ని వాటి ధాటికి నిలవలేక కనుమరుగవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఏటా ఆగస్టు 9న ప్రపంచ మూలవాసుల అంతర్జాతీయ దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది వరల్డ్ ఇండిజినస్ పీపుల్స్) నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి 2019ని 'మూలవాసుల భాషా పరిరక్షణ' సంవత్సరంగా ప్రకటించింది.

ప్రపంచవ్యాప్తంగా 90 దేశాల్లో 37 కోట్ల మూలవాసులు నివసిస్తున్నట్లు అంచనా. ప్రపంచ జనాభాలో వీరు అయిదు శాతం ఉంటారు. వారి భాష, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, ఆహార అలవాట్లు వైవిధ్యమైనవి. విభిన్న సంస్కృతులు, భాషలకు వీరు ప్రతీకలు. ఎన్నో ప్రత్యేకతలున్న మూలవాసుల సంస్కృతి, భాషలు కాలక్రమేణ కనుమరుగవుతున్నాయి. ఏదైనా సమస్యను అంతర్జాతీయ వేదికపై చర్చించి, పరిష్కారాలు సూచించే దిశగా ఐక్యరాజ్యసమితి ఏటా ఒక ప్రత్యేక అంశంతో ముందుకొస్తోంది. 1994లో ప్రారంభమైన ఈ పరంపర నిరంతరాయంగా కొనసాగుతోంది. 'యునెస్కో' అంచనాల ప్రకారం అంతరిస్తున్న భాషలు భారత్‌లోనే అధికంగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా సగానికి పైగా మూలవాసుల భాషలు అస్తిత్వాన్ని కోల్పోయే దశలో ఉన్నాయి. 'వరల్డ్ ఎకనమిక్ ఫోరం' అంచనాల ప్రకారం ప్రపంచంలో అత్యంత పురాతనమైన 15 అమెజానియన్ భాషలు రెసిగారో (పెరూ), చూలిం (రష్యా), మడ్బుర్ (ఆస్ట్రేలియా), పాత్విన్, చెమేహుయేవి (నేటివ్ అమెరికన్స్), ఐను (జపాన్), దామీశరో (స్పానిష్), ఓడ్ (రష్యా, ఎస్టోనియా), మాచజ్యూయయ్ (బొలీవియా), జెడెక్ (మలేసియా), పవనే (ఒక్లహామా), డెన్సేర్ (ఇండొనేసియా), అలవా, నాగం గికురుంగుర్ (ఆస్ట్రేలియా), పజహ (తైవాన్) ఇప్పటికే కనుమరుగయ్యాయి.

భాషల అంతర్ధానానికి అభివృద్ధి పేరిట సాగే సంస్కృతీ విధ్వంస విధానాలు, నగరీకరణ, సామాజిక ఆధిపత్య ధోరణులు, సామాజిక మాధ్యమాలు, సినిమాలు కారణాలు. 'ఫస్ట్ పీపుల్స్ కల్చరల్ కౌన్సిల్-బ్రిటిష్ కొలంబియా' సంస్థ అధ్యయనం ప్రకారం నాలుగు శాతం మూలవాసులు, అదీ 65 ఏళ్లకు పైబడినవారే తమ మాతృభాషను స్పష్టంగా మాట్లాడగలుగుతున్నారు. దేశంలో మొత్తం 705 మూలవాసుల సమూహాలు ఉండగా, అందులో 75 అత్యంత వెనకబడిన జాతులుగా ప్రభుత్వం గుర్తించింది. 'లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా' అంచనాల మేరకు హిమాలయ ప్రాంతం, మధ్య, పశ్చిమ భారతం, దక్షిణాది, అండమాన్ దీవుల్లో మొత్తం 780 మూలవాసుల భాషలు ఉన్నట్లు గుర్తించారు. ప్రఖ్యాత ఆదివాసీ హక్కుల రచయిత గణేష్ నారాయణ్‌దాస్ దేవి 780 భాషలపై అధ్యయనం చేసి, అందులో దాదాపు 600 అస్తిత్వాన్ని కోల్పోయే దశలో ఉన్నాయని వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 250 భాషలు పూర్తిగా అంతరించిపోయినట్లు తెలిపారు. భాషలు అంతరించడానికి ప్రధాన కారణం వలసవాదుల పాలన ప్రభావమేనని తన అధ్యయనంలో పేర్కొన్నారు.




నేడు ప్రపంచ మూలవాసుల అంతర్జాతీయ దినోత్సవం

మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణలో సంచార జాతుల భాషలైన వడరు, కుర్మి, కొల్హటి, గొల్ల, గిసారి; ఆదివాసుల భాషలైన పోరి, కొరకు, హల్బీ, మావిచి, అసోమ్‌లో మొరేన్, ట్యాంగిసా, ఐతుం అంతరించిపోయాయి. తెలుగు రాష్ట్రాల్లోని ఆదివాసీ భాషలైన కోలమి, కోయ, గోండి, కువి, కుయి, ఎరుకల, సవర, పర్జి, కుపి కనుమరుగయ్యాయి. పూర్వం ఆదుని, డిచ్చి, ఘల్లు, హెల్గో, కటగి భాషలు ఉండేవి. వాటితోపాటు అండమాన్ దీవుల్లోని వేల సంవత్సరాల చరిత్ర కలిగిన 'బో', సిక్కిమ్‌లోని 'మాఝి' భాషలు ఇటీవల కాలంలో అంతరించిపోయాయి.

రాజ్యాంగం మైనారిటీల భాషా పరిరక్షణను ప్రాథమిక హక్కుగా గుర్తించింది. ఆదివాసీ సంస్కృతిని కాపాడాలని నొక్కి చెబుతోంది. సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించాలంటే అంతరిస్తున్న భాషల లిపిని పరిరక్షించాల్సిన అవసరం ఉంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాషా పరిరక్షణ ఒక అంశం. తొమ్మిదో దశకం తరవాత ప్రపంచీకరణ విస్తృతమైంది. ప్రజలు కుల వృత్తులను వీడి ఉద్యోగాల్లో చేరడం, వలసల వల్ల భాషా విధ్వంసానికి పునాదులు పడ్డాయి. మనిషులు ఆధునికతను అందుకునే క్రమంలో తన వ్యక్తిత్వంలోకి అనేక మార్పులను ఆహ్వానించారు. ఇందులోనే సాధారణ భాష, ఆహారపు అలవాట్లు మిళితమై ఉన్నాయి. అత్యధిక ఆదివాసీ జనాభా కలిగిన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా లాంటి రాష్ట్రాల్లో ప్రైవేటు పాఠశాలలు ఆంగ్ల మాధ్యమ బోధన పేరుతో స్థానిక భాషలను భావితరాలకు దూరం చేస్తున్నాయి. పిల్లల తల్లిదండ్రులు సైతం ఆంగ్ల మాధ్యమం పట్ల ఆసక్తి చూపుతున్నారు. దీంతో మాతృభాషల మనుగడకు ముప్పు వాటిల్లుతోంది. ఐక్యరాజ్యసమితి భాషా పరిరక్షణలో భాగంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని (ఫిబ్రవరి 21న) నిర్వహిస్తోంది. మధ్యప్రదేశ్‌లోని ఇందిరాగాంధీ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయంలో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటుచేసి అంతరిస్తున్న భాషల ప్రతులను తయారు చేయడం శుభసూచకం. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ (మైసూర్) నిరంతరం భాషా పరిరక్షణకు కృషి చేయడం హర్షించదగిన విషయం. భాషా పరిరక్షణను సిలబస్‌లో భాగం చేయాలి. నిఘంటువులు ప్రచురించాలి. భాషా కోర్సులకు తగిన ప్రాధాన్యం కల్పించి, యువతరం వాటిని అధ్యయనం చేసేలా ప్రోత్సహించాలి. ప్రఖ్యాత భాషా నిపుణుడు నోమ్‌చామ్‌స్కీ చెప్పినట్లు... భాష మన మనసుకు ప్రతిబింబం. అందులో మన గతం, వర్తమానం, భవిష్యత్తు దాగి ఉంటాయి. వాటిని కాపాడినప్పుడే భాష అస్తిత్వం నిలుస్తుంది!

– డాక్టర్ రమేష్ బుద్దారం

(రచయిత– మధ్యప్రదేశ్‌లోని గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యులు)

---

## ఈనాడు లేఖలు

### వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం

విద్యాబోధన వాణిజ్యపరమైన అంశంగా మారింది. పాఠశాలల్లో ఎక్కడా సృజనాత్మకతను పెంపొందించే ప్రయత్నాలు కనిపించడం లేదు. వ్యక్తిత్వం రూపుదిద్దుకునే దశలో ప్రాథమిక పాఠశాలల్లోని చిన్నారులకు మాతృభాషలో విద్యాబోధన చేయడం ప్రయోజనకరంగా ఉంటుంది. విద్యార్థులకు సంగీతం, చిత్రలేఖనంతోపాటు శారీరక దారుఢ్యం కోసం ఆటలు నేర్పించాల్సి ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఈ దిశగా పూర్తిస్థాయి ప్రయత్నాలు చేయకపోవడం దురదృష్టకరం. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యప్రణాళికేతర కార్యకలాపాలూ ఉండేవి. ఇప్పుడు మాతృభాషలో బోధించడం ఒక్కటే ఊరట కలిగించే విషయం. సమాజానికి ఉత్తమ పౌరులను అందించాలంటే ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. బట్టీ పట్టే విధానాలు కాకుండా, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అంశాలను అందించాలి. ఇందుకోసం ప్రభుత్వం బడ్జెట్లో ప్రత్యేక నిధుల కేటాయింపులు అవసరం.

- వెంగలాగారి చంద్రశేఖర్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్

### విషపూరిత మందులతో అనర్థం

పైర్లలో పురుగు మందుల వినియోగం ఆందోళనకర స్థాయికి చేరింది. వ్యవసాయశాఖ అధికారులు అందుబాటులో ఉండక పోవడంతో రైతులు పురుగు మందుల దుకాణదారులనే ఏ మందు వాడాలో సలహా అడుగుతున్నారు. దీనితో వారు తమకు కమిషన్ ఎక్కువగా వచ్చే విషపూరిత మందులను రైతులకు అంటగడుతున్నారు. మార్కెట్ల నుంచి సేకరించిన ఉత్పత్తుల్లో ఈ మందుల అవశేషాలు ఎక్కువగా ఉంటున్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఇలాంటి ఉత్పత్తుల వినియోగంవల్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. దిగుబడులను ఆశించి రైతులు క్రిమి సంహారకాలను అధికంగా వాడుతున్నారు. సేంద్రియ క్రిమి సంహారకాలపై రైతులకు ప్రభుత్వాలు అవగాహన కల్పించాలి.

- పల్నాటి మహేష్, నాగారం, రంగారెడ్డి జిల్లా

---

## లక్ష్మీకటాక్షం

నోములు, వ్రతాలు నిత్యపూజలో భాగం కావు. ఒక ప్రత్యేక ప్రయోజనాన్ని ఆశించి, నిర్దిష్టమైన సమయాల్లో చేసే విశేష అర్చనలు అవి. పూజా విధానాలు, సామగ్రి వాటిలో దేనికవే ప్రత్యేకంగా ఉంటాయి. జీవితాంతం ఒక దీక్ష మాదిరిగా దేన్ని పాటిస్తామో- అది వ్రతం అవుతుంది. ఏకపత్నీ వ్రతం, బ్రహ్మచర్య వ్రతం వంటివి ఆ కోవలోకి వస్తాయి. నోము అనేది నియమితకాలానికి పరిమితం అవుతుంది. పదహారు ఫలాల నోము ఉందంటే- ముత్తయిదువులకు పదహారు రకాల పళ్లు వాయనంగా సమర్పించి, ఉద్యాపనకు ఉపక్రమించడంతో నోము పూర్తయిపోతుంది.

శ్రావణమాసంలో పౌర్ణమికి ముందువచ్చే శుక్రవారంనాడు ఒక్కరోజు మాత్రమే నిర్వహించే వరలక్ష్మీ పూజను మన పెద్దలు వ్రతంగా పేర్కొనడం గమనించవలసిన విషయం. పౌర్ణమి ముందు కుదరకపోతే ఆ తరవాత వచ్చే శ్రావణ శుక్రవారాల్లో ఒకరోజు లక్ష్మీదేవికి ప్రత్యేకంగా నిర్వహించే పూజావిధానాన్ని 'వరలక్ష్మీ వ్రతం'గానే అందరూ సంభావిస్తారు.

లక్ష్మీదేవి సకల సంపదలకు ప్రతీక. సకల సౌభాగ్యాలకు చిహ్నం. మనిషి సుఖమైన, శుభప్రదమైన జీవితం గడపడానికి కావలసిన సమస్త అంశాలను సంపదగానే పరిగణిస్తారు. ధనధాన్యాలు, సంతానం, ఆరోగ్యం, జ్ఞానం వంటివన్నీ సంపదలుగానే లెక్క. ధనం సరే సరి. 'ఇవన్నీ లక్ష్మీదేవి అనుగ్రహంతోనే లభిస్తాయి' అని ప్రజల నమ్మకం. వీటిని కోరేవారంతా లక్ష్మీ కటాక్షానికై అర్రులు చాస్తారు. ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, సంతానలక్ష్మి, ధైర్యలక్ష్మి... వంటి పేర్లతో ఆయా అంశాలవారీగా వారివారి అభీష్టం మేరకు ఆరాధిస్తారు.

లోకంలోని సకల దారిద్ర్యాలను పారదోలే దేవత శ్రీమహాలక్ష్మి. సమస్త ఉపద్రవాలను ఆమె నివారించగలదు. శంకర భగవత్పాదులు ఆమెను 'సంపత్కరాణి' అని 'త్రిభువన భూతికరి' (ముల్లోకాలకు ఐశ్వర్యాన్ని అనుగ్రహించేది) అనీ స్తుతించడంలోని విశేషం అదే. వీరిలో 'వర' అంటే శ్రేష్ఠమైనది- వరలక్ష్మి! ఏం కోరినా ప్రసాదించగల వరాలతల్లి కాబట్టి ఆమెను వరలక్ష్మిగా సంభావించారు.

వరలక్ష్మీ వ్రతకథలో భక్తురాలి పేరు చారుమతి. అంటే మంచి బుద్ధి కలది. ఆమె సద్గుణాలకు మెచ్చే- లక్ష్మీదేవి ప్రసన్నం అయిందని వ్రతకథ చెబుతుంది. వరలక్ష్మీ వ్రతంలో విశేషం అంతా వ్రతం పూర్తయ్యాకనే ఉంటుంది. వ్రతానంతరం ముత్తయిదువులకు వాయనం ఇచ్చే సమయంలో 'కోరితి వరం' అని ఇల్లాలు అనగానే 'ఇస్తిని వరం' అని ముత్తయిదువు బదులిస్తుంది. 'ఇస్తినమ్మ వాయనం' అని ఈమె అంటే 'పుచ్చుకొంటి వాయనం' అని ఆమె పలుకుతుంది. ఇందులో కోరేవారు ఇచ్చేవారూ అందరూ కథలోని చారుమతులే! అలాగే 'వరం ఇస్తిని' అని ధీమాగా పలికే ప్రతి స్త్రీమూర్తీ వరలక్ష్మీదేవే! ప్రతి ఇల్లాలిని లక్ష్మీ స్వరూపంగా గుర్తించడం, భావించడం, ఎదుటి మనిషిలో దైవాన్ని గమనించడం ఈ జాతికి నేర్పింది- వరలక్ష్మీ వ్రతకథ.



అంతర్యామి

సంపదను ఇష్టపడే వారంతా లక్ష్మీస్థానాలను గుర్తించాలన్నది దీనిలో మరో ముఖ్యసూచన. లక్ష్మీ విభూతులలో 'మనిషి చెమట చిందించే చోటు'ను ముఖ్యమైన లక్ష్మీస్థానంగా చెప్పారు. ఉచితాలెప్పుడూ అనర్థదాయకాలే! శ్రమే సంపద. శ్రమకు వెనకంజ వేసేవాణ్ని, ఉచితాలకు ఎగబడేవాణ్ని దరిద్రదేవత వరిస్తుంది. శ్రీదేవి తిరస్కరిస్తుంది. మనిషి చెమట బిందువులోనే శ్రీమహాలక్ష్మి స్థిరంగా నివాసం ఉంటుంది. శ్రమపట్ల, శ్రమజీవులపట్ల గౌరవం ఉన్నవారంతా ఈ కథలోని చారుమతులు. వారివద్దకు శ్రీమహాలక్ష్మి వచ్చి వాయనం పుచ్చుకొంటుంది. 'ఇస్తినమ్మ వరం' అని వారికి నమ్మకంగా మాట ఇస్తుంది. లక్ష్మీ కటాక్షానికి ఆద్యంతాలను నిర్దేశించడమే వరలక్ష్మీ వ్రతకథ లక్ష్యం!

– ఎర్రాప్రగడ రామకృష్ణ




Call 7219821111 | For Institutional / Bulk orders, please send an e-mail to corporatesales@bajajauto.co.in

*నియమ నిబంధనలు వర్తిస్తాయి. వివరాల కోసం సందర్శించండి www.bajajauto.com/999offer. ఎంపిక చేసిన ప్రదేశములలో మాత్రమే బజాజ్ ఆటో ఫైనాన్స్ ద్వారా CT, Platina, Pulsar 150, Discover మరియు Avenger మోడళ్ళ పైన ఈ స్కీము చెల్లుతుంది. సూచించిన మొత్తాలు వరుసగా CT, Platina మరియు Pulsar బైకులకు చెందిన కనీస డౌన్ పేమెంట్లు. ప్రాసెసింగ్ ఫీజు అదనం. ఫైనాన్స్ విషయంలో తుది నిర్ణయం ఫైనాన్సరుదే. ముందస్తు నోటీసు లేకుండా ఏదైనా ఆఫరును లేదా అన్ని ఆఫరులను సవరించడానికి లేదా ఉపసంహరించుకోవడానికి సర్వ హక్కులు బజాజ్ ఆటోకే చెంది ఉంటాయి.

BAJAJ FINANCE LTD - AF

**Authorised Dealers For Bajaj Auto Ltd.:** Karimnagar STANDARD BAJAJ 08782-276545, 9848576545 • Nizamabad BIJAY BAJAJ 08462-234013, 234014, 8885671855, VIJAYA GANAPATHI AUTOMOTIVES 08462-238239, 9849590160 • Mancherial MAHI BAJAJ 08736-259088 9912278641 • Adilabad SRR MOTORS 9491249451, 9491159452, 2221966 • Warangal ANIKA BAJAJ 0870-2422299, 9885953888 • Hanamkonda SELECT BAJAJ 7702611220, 0870-6565205 • Nalgonda SANSAI BAJAJ 9160789555, 9160888876 • Miryalaguda SANSAI BAJAJ 9247020304, 9160059997 • Khammam VENKATRAMANA BAJAJ 9100266191, 9618378135 • Kothagudem SAI ANJANA BAJAJ 7799444544, 9912162299 • Mahboobnagar HAROON BAJAJ 08542-220060, 220070, 9010844457 • Gadwal SRI SAI BAJAJ 8886667721 • Siddipet TALWAR BAJAJ 7702015577. **Authorised Service Centre**: JAGITIAL 8522038460, 9949565692 SIRICILLA 8309314141, METPALLY 9866766607, KORUTLA 9440653412, HUZURABAD 9440682444, VEMULAWADA 9866838847, PEDDAPALLY 9849184700, 9849362096, MORTHAD 9959279313, ARMOOR 9959908353, BODHAN 9440414119, KAMAREDDY 9849852992, BHEEMGAL 9030960100, ARMOOR 9848163064, JANNARAM 9440004495, KAGAZNAGAR 9491344501, ASIFABAD 9440838208 CHENNUR 9949993645, NIRMAL 9912663515, BHAINSA 8341437171, KHANAPUR 9440229720, KADEM 9440586978, NIRMAL 9010792792, THORRUR 9440874469, MAHABUBABAD 9949518874, 9063932333 MARRIPEDA 9908243623, KESAMUDRAM 9705580303, NARSAMPET 9346070143, MULUGU 7396336262, JANGAON 7702711220, STN GHANPUR 7702322110, PARKAL 7702922110, BHUPAL PALLY 8341027588, CHOUTUPAL 9290121333, BHONGIR 9247023637, MUNUGODE 9912996208, SURYAPET 8886936767, KODAD 9542488888 9848644441, THALLADA 9701802572, YELLANDU 9849869835, SATHUPALLI 9491924400, MADHIRA 8886888789, ENKURU 7732020146, ASWARAOPET 8367219219, WYRA 9052528181, NELAKONDAPALLI 9959691501, BHADRACHALAM 7799555355, PALAVANCHA 9848382500, MANUGURU 9440509779, WANAPARTHY 9010878618, KODANGAL 9010844470, KOTHAKOTA 9666211068, KALWAKURTHY 9010878619, SHADNAGAR 9010844462, NAGARKURNOOL 966610050, Makthal 9640783999, PEBBAIR 9603926999, KALLURU 9000380161, AMANGAL 8978934455, IEEJA 9989922894, SHANTINAGAR 9494767233, YERRAVALLI 9948276249, ALAMPUR 9849304403

మా చిరునామా: **రయ్ రయ్..**
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512

# మీకు తగ్గ బైకేనా?

**అందరికీ బండి అవసరమే! కానీ కొనేటప్పుడు కొన్ని విషయాలు పరిగణనలోకి తీసుకోవాలి. కమ్యూటర్ బైక్‌తో లాంగ్‌టూర్‌కి వెళ్లాలంటే కుదురుతుందా? ఆఫ్‌రోడ్డు కోసమే తయారైన వాటిని తారురోడ్డుపై చక్కర్లు కొట్టిస్తే లాభమేంటి? అందుకే.. టూవీలర్ కొనేముందే ఇవి గమనించాలి.**

సలహా



- **ఏ రకం?:** కమ్యూటర్లు, క్రూజర్లు, స్పోర్ట్ బైక్‌లు, టూరర్‌లు, స్ట్రీట్ బైక్‌లంటూ విపణిలో రకరకాలైనవి అందుబాటులో ఉన్నాయి. బండి కొనేముందే వాటి పనితీరు ఎలా ఉంటుందో తెలుసుకోవాలి. ఎవరికి ఏవి నప్పుతాయో సమాచారం సేకరించాలి.
- **వాడుకునే సమయం:** కొందరు రోజులో ఎక్కువదూరం ప్రయాణిస్తారు. ఇంకొందరు వారానికోసారైనా బండి బయటికి తీయరు. ఇలాంటప్పుడు వాడే సమయానికి అనుగుణంగా ఎంపిక ఉండాలి. అత్యధిక దూరం ప్రయాణించేవారు ఎక్కువ మైలేజీ ఇచ్చే బండికి ఓటేయాలి. తక్కువ తిరిగేవారు మంచి ఫీచర్లు, సౌకర్యాలు చూడాలి. నిర్వహణ ఖర్చులూ లెక్కేయాలి.
- **ఇంజిన్ ఏది?:** 100సీసీ నుంచి 500సీసీ ద్విచక్రవాహనాలు అందుబాటులో ఉన్నాయి. మంచి పికప్ కావాలంటే ఎక్కువ సీసీవి ఎంచుకోవాలి. మైలేజీ ముఖ్యం అనుకుంటే తక్కువ వాటితో వెళ్లిపోవచ్చు.
- **శరీరానికి తగ్గట్టు:** ఆరడుగుల ఆజానుబాహుడు వంద సీసీ కమ్యూటర్ బైక్ మీద కూర్చుంటే బాగుండదు. బక్కపల్చని కుర్రాడు భారీ టూవీలర్ నడిపితే నప్పదు. సౌకర్యవంతంగానూ ఉండవు. బండి కొనేటప్పుడు పర్సనాలిటీకి తగ్గవి ఎంచుకోవడం ముఖ్యం.
- **కొత్తదా, పాతదా?:** ద్విచక్రవాహనం కొనడం ఎవరికైనా మరపురాని విషయమే. కొత్తది కొనాలా? పాతది తీసుకోవాలా? అనేదే మొదటి సందేహం. బ్రాండ్ న్యూ అయితే రైడింగ్ సాఫీగా సాగిపోతుంది. చాలా ఫ్లస్‌పాయింట్లు ఉంటాయి. ధర కూడా ఎక్కువే. భరించగలిగే స్తోమత లేకపోతే మంచి కండిషన్‌లో ఉన్న పాతది ఎంపిక చేసుకోవాలి.
- **సర్వీస్ సంగతి:** కొన్ని బ్రాండ్లు స్టైలిష్‌గా ఉంటాయి. రైడింగ్ బాగుంటుంది. సర్వీసింగ్ సెంటర్లు తక్కువ. విడిభాగాలు మార్కెట్లో అంత తేలిగ్గా దొరకవు. వీటినీ పరిగణనలోకి తీసుకోవాలి.

మెకానిక్ గురూ

## పాత కారు.. అనుమతించరా?

**నేనొక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగిని. నా కుటుంబం కోసం 2011 మోడల్ డీజిల్ కారు కొనాలనుకుంటున్నాను. 2020 ఏప్రిల్ తర్వాత బీఎస్4 వాహనాలను భారతీయ రోడ్ల మీద అనుమతించరని పత్రికల్లో చదివాను. పదేళ్లు దాటిన డీజిల్, పదిహేనేళ్లు దాటిన పెట్రోల్ వాహనాలు నిషేధిస్తారని యూట్యూబ్ వీడియోల్లోనూ చూశాను. ఇదెంతవరకు నిజం? నేను నా పాత కారు కొనుగోలు నిర్ణయం విరమించుకోవాల్సిందేనా?** - జి.ప్రదీప్‌రెడ్డి

అత్యధిక కాలుష్యం వెదజల్లే డీజిల్ వాహనాల నిషేధంపై దీర్ఘకాలిక చర్చ నడుస్తోంది. దిల్లీ జాతీయ రాజధాని ప్రాంతంలో పదేళ్లు దాటిన డీజిల్, పదిహేనేళ్లు దాటిన పెట్రోల్ వాహనాలను నిషేధించాలని 2018లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అమలు చేయాల్సిన బాధ్యత నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీసుకుంది. దేశంలోని మిగతా ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ కార్లకి ఇది వర్తించదు. కొత్త వాహనాలు బీఎస్ 6 ప్రమాణాలతో తయారు చేయాలనే నిబంధన మాత్రం అమలు చేస్తున్నారు. ఏప్రిల్ 1, 2020 నుంచి డీజిల్ వాహనాల అమ్మకాన్ని నిలిపి వేస్తున్నామని మారుతిసుజుకీ ప్రకటించింది. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలకు మరిన్ని ప్రోత్సాహకాలిచ్చి సంప్రదాయ వాహనాలపై కఠిన నిబంధనలు విధించే అవకాశం ఉంది.

**2004 మోడల్ ద్విచక్రవాహనం వాడుతున్నా. గతంలో మైలేజీ లీటర్‌కి 72 కిలోమీటర్లు వచ్చేది. ఈమధ్యే సిలిండర్ మార్పించాను. అప్పటి నుంచి 58 కిలోమీటర్లకు పడిపోయింది. ఎందుకిలా?** - చుక్కన అమ్మిరాజు

ఏ బైక్ అయినా ఇంజిన్‌తో పాటు అన్ని పార్ట్‌లు సక్రమంగా ఉన్నప్పుడే పూర్తి సామర్థ్యంతో పని చేస్తుంది. బండి కొన్నాక 500 కిలోమీటర్లు తిరిగిన తర్వాతే మైలేజీపై దృష్టి పెట్టాలి. గతంలో కన్నా ఇంజిన్‌పై భారం ఎక్కువ పడుతుందేమో చెక్ చేయాలి. ఏళ్ల తరబడి బైక్‌ని



వాడుతుంటే చాలాసార్లు సర్వీసింగ్‌కి ఇస్తుంటాం. కంపెనీ అధికారికంగా ఇచ్చే సర్వీసింగ్‌ల తర్వాత లోకల్ వర్క్‌షాపుల్లోనూ చేయిస్తుంటాం. చిన్నచిన్న మరమ్మతులు అయితే పర్వాలేదు గానీ ఎప్పుడైతే కంపెనీ నుంచి తయారై వచ్చిన ఇంజిన్‌ని వర్క్‌షాపుల్లో రిపేర్ చేయిస్తామో అప్పుడు కచ్చితంగా ఇంజిన్ సామర్థ్యం తగ్గుతుంది. గతంలో మాదిరిగా బైక్ దూసుకెళ్లదు. మైలేజీలోనూ మార్పులొస్తాయి. మీ టూవీలర్ పాతది కావడంతోనే దాని పనితీరు తగ్గుతుంది.

**- హర్షిన్ లాల్‌పేట్,** ఆటోమొబైల్ నిపుణుడు

(మీకూ ఇలాంటి సందేహాలు, సమస్యలుంటే రాసి పంపండి.)

సమాచారం

## స్క్రాప్ చేస్తే పన్నులుండవు



కొత్త కారు కొనాలంటే దాని విలువ ఆధారంగా రిజిస్ట్రేషన్ ఫీజు కింద కనీసం రూ.70 వేలైనా చెల్లించాలి. ఇది మాఫీ కావడానికి ఓ మార్గముంది. పాత కారుని స్క్రాప్ కింద విడగొడుతున్నట్టు 'అధరైజ్డ్ స్క్రాపింగ్ ఏజెన్సీ' నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకొచ్చి చూపిస్తే చాలు. జాతీయ రహదారులు, రోడ్డురవాణా మంత్రిత్వశాఖ త్వరలోనే ఈ విధానం తీసుకురాబోతోంది. అత్యధిక కాలుష్యం వెదజల్లే పాత వాహనాలకు చెక్ పెట్టే ఉద్దేశంతో ఈ ప్రోత్సాహక నిర్ణయం తీసుకుంది.

**ఆలస్యంగా వచ్చినా ఆకట్టుకునే ఫీచర్లతో వచ్చింది... ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో సత్తా చూపించబోతోంది... అన్నింటికీ మించి ఇది తెలుగు నేలపై తయారైన ఎస్‌యూవీ... కియా సెల్టోస్ గురించే ఈ పరిచయం... భారత్‌తోపాటు విదేశీ రోడ్లపై పరుగులు పెట్టడానికి సిద్ధమవుతున్న ఈ కారు వివరాలు.**

# ఇక.. కియాశీలకం




మిగతా వాహనాల అమ్మకాలు తిరోగమనంలో ఉంటే ఎస్‌యూవీలేమో దూసుకెళ్తున్నాయి. దానికి తగ్గట్టే ఈ విభాగంలో రోజుకో కొత్త మోడల్ విపణిలోకి వచ్చేస్తోంది. ఆ పోటీ తట్టుకునేలా మేటి ప్రత్యేకతలతో సెల్టోస్‌ని తీసుకొచ్చామంటోంది కియా. ఇంటెన్స్ రెడ్, గ్లేసియర్ వైట్ పెరల్, స్టీల్ సిల్వర్, గ్రావిటీ గ్రే, అరోరా బ్లాక్, ఇంటెలిజెన్సీ బ్లూ, పంచీ ఆరెంజ్ రంగుల్లో లభిస్తోంది. జీటీ-లైన్ టాప్ వేరియంట్.

### డిజైన్ కొత్తకొత్తగా

హ్యుందాయ్ క్రెటా మోడల్ ప్లాట్‌ఫాం ఉపయోగించుకొని తయారైనా ఫేస్, టెయిల్ పూర్తిగా మార్చేశారు. అందంగా తీర్చిదిద్దిన డీఆర్ఎల్‌లతో కూడిన ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్‌లు అమర్చారు. ముందు గ్రిల్ పైభాగంలో ఇంటిగ్రేటెడ్ లైట్లు అమర్చారు. స్పోర్టీ క్రిస్టల్ కట్ అలాయ్ చక్రాలు చూడగానే ప్రీమియం వాహనం ఫీల్ కలిగిస్తున్నాయి. మిరుమిట్లు గొలిపే హృదయాకారపు టెయిల్ ల్యాంప్‌లు ఆకర్షణీయంగా ఉన్నాయి. పూర్తిగా ఎలక్ట్రిక్ సన్‌రూఫ్‌తో వచ్చింది. సంగీతానికి అనుగుణంగా మారిపోయే యాంబియెంట్ మూడ్ లైటింగ్ ప్రతి ప్రయాణంలో మర్చిపోలేని అనుభూతి అందిస్తుంది. కాంప్లెక్స్ లైటింగ్, ప్రీమియం టెక్చర్, డ్యుయెల్ టోన్ ఫినిషింగ్ తళుకులు అద్దారు.



### మేటి ఫీచర్లు

**యూవీఓ:** కియా కార్లను యూవీఓ కనెక్టివిటీ యాప్‌తో అనుసంధానం చేయొచ్చు. ఇది 37 రకాల సర్వీసులు అందిస్తోంది. స్మార్ట్‌ఫోన్‌తో ఇంజిన్, ఏసీలను ఆన్/ఆఫ్ చేయొచ్చు. ఫోన్‌లో గమ్యం సెట్ చేసుకోవచ్చు. ప్రమాదాల్లో అత్యవసర సందేశాలు, వాయిస్ కమాండ్, కారుని ఎవరైనా దొంగిలిస్తే గుర్తించడం, రోడ్‌సైడ్ అసిస్టెన్స్.. ఇవన్నీ ఉన్నాయి.

**మెరుగైన ప్యూరిఫయర్:** ఇన్‌బిల్ట్‌గా ఎయిర్ ప్యూరిఫయర్ వస్తోంది. దీన్ని నెట్‌తో అనుసంధానం చేయొచ్చు. 25 నిమిషాల్లో కాలుష్యం, దుమ్మూధూళీ శుభ్రం చేస్తుంది.

**360 డిగ్రీల కెమెరా:** తక్కువ వేగంతో వెళ్తున్నప్పుడు, పార్కింగ్ చేస్తున్నప్పుడు రేయర్ వ్యూ కెమెరా ద్వారా 360 డిగ్రీల కోణంలో వెనుక పరిసరాలను ఇన్ఫోటైన్‌మెంట్ తెరపై పరిశీలించవచ్చు. రేయర్ వ్యూ కెమెరాలో బ్లైండ్ స్పాట్ డిటెక్షన్ ఉంది.

**మూడు మోడ్‌లు:** కియా ఫోర్ వీల్ డ్రైవ్ వాహనం కాదు. అయినా శాండ్, మడ్, వెట్ అనే మూడు టెరైన్ మోడ్‌లు ఉన్నాయి. టాటా హారియర్ తర్వాత ఈ ఫీచర్లు అందిస్తున్న మోడల్ సెల్టోస్‌నే.

**ఊరించే వినోదం:** ఎనిమిది స్పీకర్లతో కూడిన బోస్ ప్రీమియం సౌండ్ సిస్టమ్ నాణ్యమైన సంగీతాన్ని అందిస్తుంది. దీంతో హోం థియేటర్‌లో కూర్చున్న అనుభూతి కలుగుతుంది. 10.25 అంగుళాల హెచ్‌డీ తాకే తెర వినోదానికి చిరునామా.

**ముందుచూపు హెడప్ డిస్‌ప్లే:** 8.0 హెడప్ డిస్‌ప్లే ఫీచర్ ఇందులో ఉంది. ప్రయాణ వేగం, గమ్యం, నావిగేషన్ ఇతర వివరాలన్నీ డ్రైవరుకి ఎదురుగా కనిపిస్తాయి. సురక్షిత ప్రయాణానికి ఇది దన్నుగా నిలుస్తుంది.

**రాజీలేని భద్రత:** భద్రత విషయంలో రాజీ పడలేదంటోంది కియా. బాడీకి దృఢమైన స్టీల్ వాడారు. ప్రమాదంలో రక్షణగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లున్నాయి. ఏబీఎస్, హిల్ అసిస్ట్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్.. సురక్షిత ప్రయాణాన్ని అందిస్తాయి. అన్ని చక్రాలకు డిస్క్‌బ్రేక్‌లు ఉండటంతో బండి నియంత్రణలో ఉంటుంది. టైర్లలో గాలి ఎక్కువైనా, తక్కువైనా టైర్ ప్రెషర్ మానిటర్ గుర్తించి హెచ్చరిస్తుంది.

సెల్టోస్ పెట్రోల్, డీజిల్ వేరియంట్లలో లభ్యమవుతోంది. పెట్రోల్‌లో రెండు, డీజిల్‌లో ఒక ఆప్షన్ ఉంది.

### సత్తా ఉన్న ఇంజిన్

1.5లీటర్ల 4 సిలిండర్ టర్బోచార్జ్‌డ్ ఇంజిన్, 113బీహెచ్‌పీ, 144 ఎన్ఎం టార్క్ (డీజిల్).

1.4లీటర్ల 4సిలిండర్, 140బీహెచ్‌పీ, 242ఎన్ఎం టార్క్ (పెట్రోల్).

6స్పీడ్ మాన్యువల్‌తోపాటు 7 స్పీడ్ డీసీటీ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో నడుస్తుంది.

- 9.7సెకన్లలో 100కిమీల వేగం అందుకుంటుంది.
- **మైలేజీ:** 19 కిమీ/లీ(డీజిల్), 16 కిమీ/లీ (పెట్రోల్) (సుమారు)
- **పోటీదారులు:** హ్యుందాయ్ క్రెటా, ఎంజీ హెక్టర్, టాటా హారియర్, జీప్ కంపాస్
- **బూట్‌స్పేస్:** 433 లీటర్లు
- **ధర:** రూ.12లక్షలు-రూ.21లక్షలు (సుమారు)

### తెలుగు నేల నుంచి..

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా పెనుకొండలో 540 ఎకరాల విస్తీర్ణంలో ఈ కార్ల తయారీ ప్లాంట్ ఏర్పాటైంది. ఇది కంప్లీట్ బాడీ యూనిట్. ప్రెస్సింగ్, ఇంజిన్, ట్రాన్స్‌మిషన్ యూనిట్, బాడీషాప్, పెయింట్‌బూత్, ఫైనల్ అసెంబ్లింగ్ యూనిట్... అన్నీ ఇక్కడే. శిక్షణా కేంద్రం, అతిపెద్ద టెస్టింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారు. రూ.ఎనిమిదివేల కోట్ల వ్యయంతో మొదలైన ఈ తయారీ ప్లాంట్ ఏడాదికి మూడు లక్షల కార్లు ఉత్పత్తి చేస్తుంది. మొదటి ఎస్‌యూవీ సెల్టోస్ ఇప్పటికే బయటికొచ్చేసింది. మల్టీ పర్పస్ వెహికిల్ (ఎంపీవీ) తయారీ చివరిదశలో ఉంది. ప్రతి ఆర్నెళ్లకో కొత్త మోడల్ తయారు చేయగల సామర్థ్యం ఈ ప్లాంట్ సొంతం. ఇక్కడ తయారయ్యే కార్లను 48 దేశాలకు ఎగుమతి చేస్తారు.




# ఒలింపిక్స్ కోసం ఏపీఎం

**2020లో టోక్యో నగరంలో జరిగే ఒలింపిక్స్, పారా ఒలింపిక్స్ కోసం టయోటా మోటార్ కార్పొరేషన్ యాక్సెసిబుల్ పీపుల్ మూవర్ (ఏపీఎం) అనే ప్రత్యేక వాహనాన్ని తయారు చేసింది. 'మొబిలిటీ ఫర్ ఆల్' నినాదంతో వచ్చిన ఈ వాహనం సరికొత్త సెగ్మెంట్ అంటోంది టయోటా. విశాలమైన క్రీడా గ్రామంలో క్రీడాకారులు, అధికారులను ఒకచోటి నుంచి మరోచోటికి తరలించడానికి వీటిని ఉపయోగిస్తారు.**

పరిచయం




- మొదటి వరుస డ్రైవరు సీటు. రెండో వరుసలో ముగ్గురు, మూడో వరుసలో ఇద్దరు కూర్చుంటారు.
- దివ్యాంగులెవరైనా వీల్‌చైర్‌తో లోపలికి వచ్చినప్పుడు రెండో వరుస సీట్లను మడిచి ఆ ప్రదేశాన్ని ఖాళీ చేయొచ్చు.
- వెనక సీట్లను అవసరమైతే స్ట్రెచర్‌లా మార్చుకోవచ్చు.
- రెండువైపుల నుంచి లోపలికి రావొచ్చు. బయటికెళ్లొచ్చు. దీనికోసం ర్యాంప్‌లాంటిది ఏర్పాటు చేశారు.
- ఇది బ్యాటరీతో నడిచే వాహనం. ఫుల్ ఛార్జింగ్‌తో 100 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది.
- అత్యధిక వేగం గంటకి 19 కిలోమీటర్లు. వాహనం పొడవు 4.8మీటర్లు.
- వృద్ధులు, గర్భిణులు, చిన్నపిల్లలు వీటిల్లో ప్రయాణించడం సులువు.

సందర్భం

# సెల్ఫ్ డ్రైవింగ్ మాయ



సచినుడు లోపల కూర్చొని చిరునవ్వులు చిందిస్తున్నాడు. స్టీరింగ్ పట్టకుండానే కారు దానికదే పార్కింగ్ చేసేసుకుంది. దీన్నంతటినీ వీడియో తీసి ట్విట్టర్‌లో పెట్టేశాడు. ఇది వైరల్ అయింది. అదంతా పార్క్‌ట్రానిక్ ఫీచర్ మహిమ. దీన్నే అటానమస్ పార్కింగ్, సెల్ఫ్ పార్కింగ్, పార్క్ అసిస్ట్ అంటారు. మొదట్లో ఈ టెక్నాలజీ అత్యంత ఖరీదైన కార్లలోనే ఉండేది. రానురానూ రూ.20లక్షల విలువైన వాటిలోనూ అందిస్తున్నారు. 2011లో తొలిసారి ఫోక్స్‌వ్యాగన్ పస్సాట్‌లో ఈ ఫీచర్ ప్రవేశపెట్టారు. కారు పార్కింగ్ దానికదే అవుతున్నా



థ్రోటల్, బ్రేక్‌లను డ్రైవరే అదుపు చేయాల్సి ఉండేది. తర్వాత దీన్ని మరింత అభివృద్ధి చేశారు. సెన్సర్లు, రేయర్ పార్కింగ్ కెమెరాల్ని ఉపయోగించుకుంటూ డ్రైవరు ప్రమేయం లేకుండా చిన్నచిన్న ఖాళీ ప్రదేశాల్లోనూ వాహనం పార్క్ అవుతుంది. స్టీరింగ్, బ్రేక్, థ్రోటల్ అన్నింటినీ చూసుకుంటుంది. అవసరమైతే గేర్లూ వేస్తుంది. చిన్నచిన్న సందులు, తక్కువ పార్కింగ్ స్థలం ఉన్నచోట్ల ఈ ఫీచర్ కార్లు ఎంతో ఉపయోగ పడతాయి. పార్కింగ్ చేస్తున్నప్పుడు డ్యామేజీకి చోటుండదు. బీఎండబ్ల్యూ ఐ3, 5 సిరీస్, మెర్సిడెస్ బెంజ్ జీఎల్ఎస్, వోల్వో ఎక్స్‌సీ-40, జాగ్వార్ ఐ-పేస్, ఫోర్డ్ ఎస్కేప్, ఆడీ ఏ8.. ఈ ఫీచర్ ఉన్న కొన్ని కార్లు.

